జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 15-12-2025 పేజీలు : 05

## కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2 లో..



# ఓటెత్తిన చైతన్యం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 14 :
మలి విడత పంచాయతీ ఎన్నికల్లో పల్లెలు చైతన్యం చూపించాయి. గ్రామ పాలకవర్గాలను ఎన్నుకోవడానికి ఎంతో ఉత్సాహంగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ చలితో ఓటర్లు నెమ్మదిగా వచ్చారు. గెలుపే లక్ష్యంగా తగ్గేది లేదన్నట్లుగా అభ్యర్థులు పోలింగ్ జరుగుతుండగా కూడా రాని ఓటర్ల వద్దకు వెళ్లి నగదు పంపిణీ చేస్తూ కేంద్రాలకు తరలించడం కనిపించింది. రెండో విడతలో ప్రచారం ముగిసిన వెంటనే అభ్యర్థులు మద్యం, మాంసం నగదు పంపిణీ చేశారు. అయినా కొందరు పోలింగ్ మొదలైన రాకపోవడంతో వారిని మళ్లీ బుజ్జగించి పోలింగ్ కేంద్రాలకు తీసుకొచ్చి ఓట్లు వేయించుకున్నారు. ఇలా అన్ని గ్రామాల్లో ఓటరు రూ 2 వేల వరకు పంపిణీ చేశారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత మొదలైన కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది కౌంటింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, అభ్యర్థుల అనుచరులు పెద్దఎత్తున గుమిగూడి ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూశారు. సర్పంచ్, వార్డుల పలితాలు వెల్లడిస్తుండగానే గెలిచిన అభ్యర్థుల అనుచరులు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు.

### రెండో విడతలో 84.15 శాతం
## పోలింగ్ నమోదు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రెండవ దశ పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 14: గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత 84.15 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

### కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు
## 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్'

- విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి
- మెరుగైన విద్యను అందించడమే కాకతీయ విద్యా సంస్థల లక్ష్యం
- కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు

జమ్మికుంట, డిసెంబర్ 14 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు ఏర్పాటు

మిగతా 4లో...



# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ):** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందనం శ్రీనివాస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించిన నేరెళ్ల సరిత గిరిప్రసద్ హరిదాసు, శ్రీనివాస్ సుమారు 50 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.



# కొండపాకలో దాట్ల విరస్వామికే గ్రామ మద్దతు వెల్లువ

## ఊరికి సేవ చేసే నాయకుడికే ప్రజల ఓటు

**వీణవంక, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** కొండపాక గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి దాట్ల విరస్వామికి గ్రామ ప్రజల నుంచి విశేషమైన మద్దతు లభిస్తోంది. నిత్యం గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడిగా విరస్వామికి గ్రామంలో మంచి గుర్తింపు ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధినే ప్రధాన ఏజెండాగా ముందుకు తీసుకెళ్తూ, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే నాయకుడిగా దాట్ల విరస్వామి ప్రజల మనసులు గెలుచుకున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈసారి కొండపాక అభివృద్ధి కోసం దాట్ల విరస్వామినే సర్పంచ్‌గా గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు ఐక్యంగా నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. **ఊరికి సేవ చేసే నాయకుడికే ఓటు"** :ఊరికి సేవ చేసే నాయకుడికే మన ఓటు అన్న నినాదంతో గ్రామమంతా విరస్వామి పేరు మార్మోగుతోంది. ముఖ్యంగా యువతతో పాటు మహిళలు, వృద్ధులు కూడా విరస్వామికి మద్దతుగా నిలుస్తుండటం విశేషం. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన స్పష్టమైన ప్రణాళికతో ముందుకు



వస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గతంలో దాట్ల కుటుంబం నుంచి సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం కూడా గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేసిందని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ గ్రామానికి మేలు చేస్తున్నాయని తెలిపారు. అదే నమ్మకంతో ఈసారి కూడా విరస్వామికి అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు.మొత్తంగా కొండపాక గ్రామంలో దాట్ల విరస్వామి గెలుపు ఖాయమనే ధీమా గ్రామ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సాగుతున్న ఆయన ప్రచారానికి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో జ్యోతి మాథెమాటిక్స్ ఒలింపియాడ్ -2025 ( జేయంఓ- 2025) ప్రతిభా పరీక్ష




**జగిత్యాల టౌన్, డిసెంబర్ 14,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం నీ పురస్కరించుకొని విద్యార్థుల్లో గణితం పై ఆసక్తిని పెంపొందించడం, ఆలోచనా శక్తిని అభివృద్ధి చేయడం లక్ష్యంగా 2025 డిసెంబర్14 ఆదివారం రోజున జ్యోతి మాథెమాటిక్స్ ఒలింపియాడ్-2025 (జే యం ఓ- 2025) పరీక్షను నిర్వహించారు.ఈ పరీక్షకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 2173 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ గణిత పరీక్షను విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యం, లాజికల్ థింకింగ్, విశ్లేషణాత్మక ఆలోచన, వేగం, ఖచ్చితత్వాన్ని అంచనా వేసే విధంగా రూపొందించారు. గణితం కేవలం పాఠ్యాంశమే కాకుండా, రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలకుపరిష్కారం చూపించే కీలకమైనవిద్యావిషయమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 2025 డిసెంబర్22 న నగదు బహుమతులు అందజేయనున్నారు. అలాగే తదుపరి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయం తొలగి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు పోటీ స్ఫూర్తి, విశ్లేషణ నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు పేర్కొన్నారు. గణితం విద్యార్థుల భవిష్యత్తు పోటీ పరీక్షలకు బలమైన పునాది వేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వివిధ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకూ మరియు ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు , శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధవృద్ధుల మధ్య ప్రజ్ఞసిద్ధి జన్మదిన వేడుక




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ కు చెందిన గొర్రె దీప సంపత్ కుమార్ ల కూతురు ప్రజ్ఞసిద్ధి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 4వ తరగతి చదువుతుంది, తన 9వ జన్మదిన వేడుకను హౌసింగ్ బోర్డు కాలనీ లో గల వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధుల ఆశ్రమంలో అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జన్మదినం వేడుకను జరుపుకుంది, ఈ కార్యక్రమం అనంతరం అనాధ వృద్ధులకు అన్నదానం తో పాటు పాలు,అరిటిపండ్లు, అందించారు, ప్రజ్ఞసిద్ధి మాట్లాడుతూ ఎప్పుడు బంధువులు కుటుంబసభ్యుల మధ్య జరుపుకునే జన్మదిన వేడుకను ఈ సారి అనాధ వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషం కలిగింది అని తెలియజేసింది.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**కోనరావుపేట:డిసెంబర్.14(ప్రజాజ్యోతి):** కొనరావుపేట.మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన రోమాల పొచవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం 25 కిలోల బియ్యం 1 వెయ్యి రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూషఏఅనిల్ కుమార్ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు మోకనపెల్లి బాలరాజ్ చిద్రవేణి నరేష్ జాగిరి ఆనందం రేగుల పద్మఏపరశురాములు జాగిరి లక్ష్మీఏశంకర్ జిన్నా సమతాఏఅర్జున్ మాజీ సర్పంచ్ జిన్నా అనిల్ నందగిరి రఘు గౌడ్ వంగల శ్రీనివాస్ జిన్నా బాబు రఫీక్ మోకనపెల్లి బాబు మోకనపెల్లి చంద్రయ్య ఎనగంటి ఆనందం జాగిరి శివకుమార్ గౌడ్ మోకనపెల్లి దేవయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం గంగారాం గ్రామానికి చెందిన కాసం వీరారెడ్డి, పుల్లూరి పోచమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ప్రణవ్ బాబు, ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరపున అన్ని విధాలా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పుల్లూరి కుమార్, మేకల ఎల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు గూడెపు కోమల్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి అంబటి రవళి%-%సురేందర్ రెడ్డి, నాయకులు సారయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రెండో ఫేజ్ పోలింగ్ 84.41శాతం

**మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ – 14 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మందిఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.

## ఆర్యవైశ్య సంఘం మండలధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అశ్విన్ కుమార్



**మల్లాపూర్ డిసెంబర్ 14,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘానికి నూతన అధ్యక్షుడిగా సోమ అశ్విన్ కుమార్ ఆదివారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు.ప్రధాన కార్యదర్శిగా చింత శశిధర్‌ను,కోశాధికారిగా నూనె పెద్ద శ్రీనివాస్‌ను నియమించారు.ఈ సందర్భంగా సంఘం తాజా మాజీ అధ్యక్షుడు చౌడారం శ్రీనివాస్ మండల ఆర్యవైశ్య సంఘానికి సంబంధించిన పూర్తి బాధ్యతలను నూతన అధ్యక్షుడికి అధికారికంగా అప్పగించారు.ఈ కార్యక్రమంలో శివ రామ్ కిషన్,అక్షంతల లక్ష్మీనారాయణ,నూనె శ్రీనివాస్,నూనెఅంజనేయులు,మైలారపునరేష్,మైలారపువెంకటరమణ, పాలకుర్తి చంద్రశేఖర్,గాదె మనోహర్‌తో పాటు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాపక్కపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా మెరుగు రాజమణి

**ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**జమ్మికుంట, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నాయకురాలు గా కాకుండా సేవకురాలుగా గ్రామంలో సేవలు అందిస్తానని ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి మెరుగు రాజమణి-శ్రీనివాస్‌పేర్కొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాపక్కపల్లి గ్రామ అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యమని కేంద్రం నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఒ ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గ్రామస్తుల సహకారంతో పాపక్కపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నాయకురాలు గా కాకుండా సేవకురాలుగా గ్రామంలో సేవలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు. పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ కూడా నా గెలుపుకు సహకరించి ఒక అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.



## వారం రోజులుగా రాని మిషన్ భగీరథ నీళ్లు.. ఆ గ్రామస్తులకు మిషన్ భగీరథ నీళ్లే దిక్కు

**వేములవాడ, డిసెంబర్, 14, ప్రజాజ్యోతి:** మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పలుమార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని నాగయ్య పల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వేములవాడ రూరల్ మండలం నాగయ్య గ్రామంలో గత రెండు వారం నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్తులు మంచినీళ్లు రావడం లేదని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు అధికారులు తీరుపైఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## సూర్య దేవాలయం లో దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**- స్వామి వారికి ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 14,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లోడిసెంబర్ 14 ఆదివారం (భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ను ఘనంగా నిర్వహించారు.ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి, పెద్దిశ్రీనివాస్ ఎలిమిళ్ల సత్యనారాయణ,వేముల రాజేష్,నాగేశ్వర్, ,తిరుపతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలంలో ఉత్కంఠభరిత ఎన్నికల సమరం

**గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల విస్తృత ప్రయత్నాలు**



**బుగ్గారం, డిసెంబరు 14 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ఉదయం వెలుతురుతోనే మొదలయ్యే ప్రచారం రాత్రి వరకు కొనసాగుతుండటంతో గ్రామాలురాజకీయకోలాహలంతోమారుమోగుతున్నాయి.మండల ంలోని ప్రతి గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం, వీధి సభలు, మైక్ ప్రకటనలు, ద్విచక్ర వాహన ర్యాలీలతో ఎన్నికల వాతావరణం తారాస్థాయికి చేరింది. అభ్యర్థులు ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ గ్రామ అభివృద్ధి తమ చేతుల్లోనే సాధ్యమని హామీలు ఇస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పల్లె ప్రగతి పనులు, ఉపాధి హామీ పథకం అమలు వంటి అంశాలు ప్రచారంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి.**అనుభవం వర్సెస్ యువత:**ఈసారి ఎన్నికల్లో అనుభవజ్ఞులైన నాయకులతో పాటు యువత పెద్ద సంఖ్యలో బరిలోకి దిగారు. కొత్త ఆలోచనలు, పారదర్శక పాలన, డిజిటల్ సేవలు అంటూ యువ అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా, అనుభవం, ప్రభుత్వంతో సమన్వయం, పథకాల అమలు అంటూ సీనియర్లు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు వర్గాల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది.**పార్టీల మధ్య హోరాహోరీ:**రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి దిగడంతో ఎన్నికలు మరింత ఉత్కంఠగా మారాయి. పార్టీ గుర్తు బలంగా ఉన్న గ్రామాల్లో పార్టీ అభ్యర్థులపై ఆశలు ఉండగా, వ్యక్తిగత పరిచయాలు, సేవా కార్యక్రమాల ఆధారంగా స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. కొన్నిచోట్ల త్రిముఖ, మరికొన్నిచోట్ల చతుర్ముఖ పోటీ నెలకొంది.**మహిళలు, యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి:**మహిళలు, యువ ఓటర్లు ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండటంతో అభ్యర్థులు వారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలపై హామీలు గుప్పిస్తున్నారు. మహిళా అభ్యర్థులూ ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ గ్రామాల్లో సందడి చేస్తున్నారు.**సోషల్ మీడియాతో ప్రచారం:**సాంప్రదాయ ప్రచారానికి తోడు సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు, వీడియో సందేశాలు, డిజిటల్ పోస్టర్ల ద్వారా అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతోంది.**ఎవరి గెలుపు:**నేటి తో ప్రచారం ముగుస్తుంది ఇ నేపథ్యంలో ఎవరు గెలుస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ప్రతి గ్రామంలోనూ పోటీ హోరాహోరీగా ఉండటంతో ఫలితం పోలింగ్ రోజునే తేలనుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి అభ్యర్థీ తనదే గెలుపని ధీమాతో ముందుకు సాగుతున్నాడు.బుగ్గారం మండలంలో ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రజలకు అందుబాటులో ఉంటా

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్**



**కథలాపూర్, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):** తానెప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం గౌడ సంఘం సభ్యులకు సంబంధించిన స్థలం వద్ద బోర్ మోటారు కు సంబంధించిన పనులను కొబ్బరికాయ కొట్టి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు రాజకీయంలో సహజమని అన్నారు. ఆపదలో ముంటుంటానని పేర్కొన్నారు. ఆయన బెంగ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్'

**-విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి**

**-మెరుగైన విద్యను అందించడమే కాకతీయ విద్యా సంస్థల లక్ష్యం**

**-కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**







**జమ్మికుంట, డిసెంబర్ 14 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు ఏర్పాటు చేసి విద్యార్థులు తమ అభిప్రాయాలు, ఆలోచనలు, నేర్చుకున్న విషయాలను స్వయంగా ప్రదర్శించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హేమలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత చైర్మన్ కరస్పాండెంట్ సుధాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ సుధాకర్ రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నేటి విద్యా విధానంలో కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు వంటి వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత



మాట్లాడుతూ, విద్యార్థులు స్వయంగా నేర్చుకున్న విషయాలను వేదికపై వ్యక్తపరచడం వల్ల ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. నేటి విద్యా విధానంలో విద్యార్థి కేంద్రిత బోధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నిర్భయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కాకతీయ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉత్తమ విద్యా సంస్థగా నిలుస్తోందని ప్రశంసించారు... ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను అలరించాయి. విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రెండో విడతలో 84.15 శాతం పోలింగ్ నమోదు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రెండవ దశ పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 14:** గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత 84.15 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ధర్మారం మండలంలోని జడ్పీ.హెచ్.ఎస్. దొంగతుర్తి, జడ్పీ.హెచ్.ఎస్. మేడారం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ధర్మారం, జడ్పీ.హెచ్.ఎస్. ధర్మారం, పాలకుర్తి మండలంలోని జడ్పీ.హెచ్.ఎస్. కుక్కల గూడూరు, జడ్పీ.హెచ్.ఎస్. ఈసాల తక్కలపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ పాలకుర్తి, జడ్.పి.హెచ్.ఎస్ బసంత్ నగర్ లోనిపోలింగ్ కేంద్రాలను , అంతర్గాం మండలంలోని ఎం.పి.డీ.వో. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్లైన్ ప్రక్రియ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న 4 మండలాల పరిధిలో 84.15శాతం వరకు పోలింగ్ నమోదైందని, 94 వేల 807 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్



తెలిపారు. రిసెప్షన్ కౌంటర్ లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపీడీవో లకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికల్లో ప్రతి అంశం పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య, తాహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



**కోనరావుపేట: డిసెంబర్.14(ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొట్టపర్తి రామచంద్రం తల్లి లక్ష్మి మరణించగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి మాజీ సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాషా తదితరులు ఉన్నారు.

## పోలింగ్ సరళి ఓట్ల లెక్కింపును పరిశీలించిన డీసీపీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), డిసెంబర్ 14:** పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్న డీసీపీ రాంరెడ్డి ఠాణా నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను తీయవద్దని పేర్కొన్నారు.



## కాంగ్రెస్‌లో ధర్మరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, డిసెంబర్14(ప్రజాజ్యోతి):** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి - మహేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి వారినిఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు. ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి - మహేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ జెండా కింద పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ధర్మరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతూ నియోజకవర్గంలోనే నెంబర్ వన్ గా ధర్మరాజుపల్లి ని నిలబెడతాననితెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..



# తంగళ్ళపల్లి సర్పంచ్‌గా మోర లక్ష్మీరాజం గెలుపు

**తంగళ్ళపల్లి డిసెంబర్ 14: (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గా స్థానిక సంస్థల ఎన్నికల లో మోర లక్ష్మీరాజం ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ నా విజయానికి తోడ్పడిన గ్రామస్తులకు పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో తంగళ్ళపల్లి గ్రామానికి అనేక సేవలు చేస్తానని హామీ ఇస్తున్న అన్నారు.



# గట్టు భూత్కూర్ నూతన సర్పంచ్ ను సత్కరించిన...1వ వార్డ్ సభ్యులు

**గంగాధర డిసెంబర్ 14:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో నూతన సర్పంచ్గా గెలిచిన మల్కాపురం రాజేశం - రాజేశ్వరిలను గ్రామంలోని 1వ వార్డు యూత్ సభ్యులు ఆదివారం అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్కాపురం రాజేశ్వరి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామస్తుల నమ్మకాన్ని కాపాడుకుంటానని గ్రామంలోను ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు తోడ్పడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లబత్తిని మునీందర్, గాజుల లింగమూర్తి, శ్రీనివాస్, వేణు , సాయి, కిట్టు, బాబుస్వామి, జగన్, నాగరాజు, నరేష్, గ్రామ పెద్దలు తదితరులు . పాల్గొన్నారు.



# బాధ్యతగా స్వీకరిస్తా

## రెండవ వార్డు సభ్యురాలు చ ట్ల శృతి

**చిగురుమామిడి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** తనకు పదవి ముఖ్యం కాదని, ఆ పదవిని బాధ్యతగా స్వీకరించి వార్డు అభివృద్ధికి తోడ్పాటు పడుతానని రెండవ వార్డు సభ్యురాలు చట్ల శృతి తెలిపారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన చట్ల శృతి 2 వార్డ్ సభ్యురాలుగా పోటీ చేసి వందకు పైగా ఓట్లతో విజయం సాధించింది. 25 ఏండ్ల వయసులో మొదటిసారి వార్డు సభ్యురాలిగా పోటీలో నిలిచారు. వార్డు ప్రజల ప్రేమ ఆప్యాయతలతో 102 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు లో సమస్యలను తెలియసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపుతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఖానాపూర్/నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. తెలుగుదేశం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర్లు కుమారుడు నిరంజన్ తో పాటు వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం, రూ.5000 రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాటి దేవేందర్ రావు, ఎల్లబోయిన సతీష్, ఎల్ల బోయిన సత్యనారాయణ, వేంశెట్టి రత్నసాగర్, కొట్టెంనరసయ్య, బాల్య వెంకన్న, వడ్లకొండ వెంకన్న గుండ్ల లక్ష్మయ్య, నూకల వెంకటేశ్వర్లు, భూక్యరాజు, నాయిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి

## సర్పంచ్ అభ్యర్థి గంగారపు సుమలత - రఘుబాబు ని గెలిపించండి

## మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్

**జమ్మికుంట,డిసెంబరు 14 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత - రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ అన్నారు. ఆదివారం మడిపల్లి గ్రామంలోని శాంతినగర్, ఎస్టి కాలనీలలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత - రఘు బాబుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అర్హులైన ప్రతి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పథకం, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లతోపాటు,బీసీ కుల గణన, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల



రుణమాఫీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు గురుకులాలలో ఉచిత విద్యతో పాటు స్కాలర్షిప్ సౌకర్యం ఉన్నత చదువులు చదివి విద్యావంతురాలు అయినటువంటి గంగారపు సుమలత రఘుబాబు ను మడిపల్లి గ్రామ సర్పంచ్ గా బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మోసపోయి గోసపడకండి.. బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

## హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట, డిసెంబర్14( ప్రజాజ్యోతి ):** సర్పంచ్ ఎన్నికలల్లో ప్రజలు మోసపోయి గోసపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. ఇల్లందకుంటమండలంలోని సిరిసేడు గ్రామంలో హుజూరాబాద్ ఎమ్మెల్యేపాడికౌశిక్‌రెడ్డిపాల్గొనిఎన్నికలప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసేడు గ్రామంలో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రేనుకుంట్ల సుజాత - తారక్ గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఒక అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ




సర్పంచ్ రఫీ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు జేకే, అనిల్, రాజు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో కాంగ్రెస్ విజయకేతనం

## - అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం



**పలిమెల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం రోజున విజయ కేతనం ఎగురవేసింది. స్థానిక ఎన్నికలలో భాగంగా మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఒక గ్రామ పంచాయతీ ఇక గ్రీవం కాగా మరో గ్రామ పంచాయతీ లో స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది వెంటనే కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందనీ సమాచారం దీంతో పలిమెల మండల అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. ఇందులో భాగంగా వరుసగా గ్రామ పంచాయతీలు లెంకలగడ్డలో కోయల్ కార్ మంజుల కాంగ్రెస్ అభ్యర్థి విజయం, పంకెన పాగె వైకుంఠం కాంగ్రెస్ అభ్యర్థి విజయం, మోదేడు మేకల స్వరూప కాంగ్రెస్ అభ్యర్థి విజయం, పలిమేల జవ్వాజి పుష్పలత కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం, సర్వాయిపేట లంగారి రాజు కాంగ్రెస్ అభ్యర్థి విజయం, దమ్మురు రాయినేని రాజబాబు స్వతంత్ర అభ్యర్థి విజయం, నీలంపేల్లి పీర్ల రుకుమా కాంగ్రెస్ అభ్యర్థి విజయం, ముకునూర్ గడ్డం అనూష కాంగ్రెస్ అభ్యర్థి విజయం తో మండలం మొత్తం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దీంతో మండల కాంగ్రెస్ నాయకుల కృషి ఫలించింది. ఎన్నికలలో బాగంగా ప్రత్యర్థుల పోటా పోటీని ఎదుర్కొని సర్పంచ్ అభ్యర్థులకు మనోధైర్యం చెపుతూ గెలుపుదిశగా కృషి చేసి ఫలితం సాధించడంతో పలువురు మండల కాంగ్రెస్ నాయకులను అభినందించడం జరిగింది.